# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

సోమవారం - 28 - జూలై - 2025 : పేజీలు 8


## ధర్మవరం డివిజన్‌లో ఉత్తమ పోలీసులకు జిల్లా ఎస్.పి ప్రశంసా పత్రాలు



**ధర్మవరం జులై 27మనం న్యూస్:** ధర్మవరం సబ్ డివిజన్ పరిధిలో గల పలు పోలీస్ స్టేషన్లకు చెందిన సీఐలు, ఎస్సైలు, ట్రాఫిక్ ఎస్ఐ, కానిస్టేబుల్, ఉమెన్ కానిస్టేబుల్ లతో కలిపి ఏడు మందికి సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఆదివారం ప్రశాంసా పత్రాలను అందజేశారు. ప్రశంసా పత్రాలను అందుకున్న వారిలో ధర్మవరం టూ టౌన్-సీఐ రెడ్డప్ప, రూరల్ సిఐ ప్రభాకర్,

# ఘనంగా గుంతకల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారం



ముఖ్యఅతిథిగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు జులై 27 మనం న్యూస్ :** గుంతకల్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారం ఆదివారం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంతో పాటు అనంతపురం పార్లమెంట్ సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. వేలాదిమంది రైతులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో ఎంపీ అంబికా స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తో పాటు నూతనంగా ఎన్నికైన మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్,వైస్ చైర్మన్ లకు అజంతా సర్కిల్లో భారీ గజమాలతో ఆహ్వానంపలికారు. అక్కడి నుండి భారీ ర్యాలీతో గుంతకల్లు మార్కెట్ యార్డ్ కు చేరుకోవడం జరిగింది. ఏర్పాటుచేసిన బహిరంగ సభలో



## నీలకంఠాపురం దేవస్థానములను సందర్శించిన మాజీ మంత్రి జానారెడ్డి

➲ ఘన స్వాగతం పలికిన దేవస్థానములు కమిటీ చైర్మన్ రఘువీరారెడ్డి



**మడకశిర,జులై 27,మనంన్యూస్:** నీలకంఠాపురం దేవస్థానములను ఆదివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హోం శాఖ మాజీ మంత్రి,తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జానారెడ్డి సందర్శించారు.మాజీ



మంత్రి జానారెడ్డికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు,దేవస్థానములు కమిటీ చైర్మన్ రఘువీరారెడ్డి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రతి దేవస్థానములు అయన సందర్శించారు.శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించారు.మహామంగళ హారతి,తీర్థ ప్రసాదం స్వీకరించారు. దేవ స్థానముల ప్రధాన అర్చకులు దేవస్థానముల వస్త్రం కప్పి,పూలమాలలు వేసి ఘనంగా సన్మా నించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్, మడకశిర నియోజకవర్గంలోని

## అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అంతులేని అవినీతి..

- 22 మంది వైద్యులు,నర్సులపై శీఘ్ర విచారణకు ఆదేశించిన రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



**అనంతపురం జులై 27 మనంన్యూస్ ప్రతినిధి :** అనకాపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రిలో పాలన, పర్యవేక్షణ లోపాలు, అక్రమా లతో వైద్య సేవల నాణ్యత లోపిం చడంపై వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా స్పందించారు.ఈ పరిస్థితిని మార్చ డానికి గత ఏడాదిగా మంత్రి తరచూ

## ప్రజల ఆశలు నెరవేర్చే విధంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది

○ చాగల్లులో నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



**అనంతపురం. జులై 27 మనం న్యూస్ ప్రతినిధి :** ప్రజల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా తమ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజక వర్గంలోని చాగల్లు గ్రామంలో ఆదివారం నిర్వహించిన "సుపరి పాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావుతోపాటు సుపరిపా లనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పయ్యావుల పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముందుగా ఎమ్మెల్యే నివాసానికి విచ్చేసిన మంత్రికికూటమినాయకులు,ప్రజా ప్రతి నిధు లు, కార్యకర్తలు ఉత్సాహ భరితంగా స్వాగతం పలికారు.తరువాత మంత్రి పయ్యావుల కేశవ్ గ్రామంలో గడప గడపకు వెళ్లి, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను

# కార్మిక శాఖలో మూకుమ్మడి దోపిడీ..!

- ✦ రిటైర్డ్ ఉద్యోగి తో కలిసి బహిరంగ అవినీతి లీలలు..
- ✦ శాఖలో చెప్పేటివన్నీ శ్రీరంగనీతులు...చేసేవి దొమ్మరి గుడిసెల పనులు
- ✦ ప్రత్యక్ష అవినీతి అధికారులపై జిల్లా యంత్రాంగం మౌనమే కారణం

**అనంతపురం క్రైమ్ జూలై 27 మనంన్యూస్ :** పిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగితే ఎవరూ చూడలేదు అన్న చందంగా జిల్లాలో యదేచ్చగా ఉన్నతాధికారి మెదలు చిరు ఉద్యోగి అనే తేడా లేకుండా శాఖలో ప్రత్యక్ష మూకుమ్మడి వసూళ్లు చేస్తున్నారు. 2016 వ సంవత్సరంలో నారాయణ అనే ఉద్యోగి జూనియర్ అసిస్టెంట్ గా రిటైర్డ్ అయ్యారు. ఆయన పేరుకే రిటైర్డ్ ఉద్యోగి కానీ డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ లు సైతం నారాయణను సార్ అని పిలవబడి ప్రస్తుతం వరకు కార్మిక శాఖ దైనందిత విదులలో కలసి మెలసి ప్రతిరోజు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రిటైర్డ్ ఉద్యోగి నారాయణ శాఖ పేరు పై వసూళ్లు చేస్తున్నారు. వీటి పై మనం దిన పత్రిక ప్రత్యేక ఫోకస్ పెట్టి నారాయణ కదలికలపై,ప్రత్యక్షంగావ్యాపార నిర్వహ కులు, వ్యాపారుల వద్దకు వెళ్లి వీడియో ఆధారాలను సేకరించి వారి అవినీతి ఆధారాలను వెలుగులోకి తెచ్చి కథనాలను ప్రచూరించింది. ప్రస్తుతం ట్రైనింగ్ కు తాత్కాలిక సెలవులోకి వెళ్లిన కలెక్టర్ అధికారుల పక్షపాతిగా వ్యవహరిం చడం వీరికి అదునుగా మారి








## ధర్మవరం డివిజన్‌లో ఉత్తమ పోలీసులకు జిల్లా ఎస్.పి ప్రశంసా పత్రాలు

ట్రాఫిక్ ఎస్ఐ వెంకటరాముడు, చెన్నేకొత్తపల్లి ఎస్సై సత్యనారాయణ, ధర్మవరం టూ టౌన్ కానిస్టేబుల్ రాజప్ప,మహిళా కానిస్టేబుల్ శ్వేతా రాణి, కనగానపల్లిమహిళాకానిస్టేబుల్జ్యోతిలకుప్రశంసాపత్రాలను ఎస్పీ అందజేశారు. కాగా ప్రశాంసా పత్రాలను అందుకున్న వారు జిల్లా ఎస్పీ వి. రత్నకు కృతజ్ఞతలు తెలియజేశారు. తాము రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తామన్నారు.

## కార్మిక శాఖలో మూకుమ్మడి దోపిడీ..!

కార్మికుల చమటను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఏకంగా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుజాత ఇటీవల ప్రభుత్వ ఉద్యోగి అయిన వారి భర్తను ఈమె విధులలోకి జోక్యం చేయించి వసూలు చేసినట్లు ఆధారాలు కలవు. జిల్లాలో గల శాఖ ఉన్నతాధికారి మొదలు ఒకరిని పేరెత్తి తీయకుండా ప్రతి ఒక్క అసిస్టెంట్‌లేబర్‌ఆఫీసర్లుతమవిధులలో వసూళ్లు చేసి వాటాలు వేసుకుంటున్నారు. ఈ వసూళ్లకు కొంతమంది అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు ప్రైవేటు వ్యక్తులను సైతం ఉపయోగించుకుంటున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒకటా రెండా ఎన్నో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. వీటి పై జిల్లా కలెక్టర్, కార్మిక శాఖ జాయింట్ కమిషనర్, కమిషనర్ లు విచారణ జరిపి అవినీతికి పాల్పడినఅధికారులపైచర్యలుతీసుకోవాలనిప్రజలుకోరుతున్నారు. పై విషయాలన్నీపత్రికఆధారపూరితంగాకథనాలు ప్రచురిస్తోందని ప్రజలకు సవినయంగా తెలుపుతోంది. మరిన్ని వివరాలతో మరో కథనంతో మీ ముందుకు.

## ప్రజల ఆశలు నెరవేర్చే విధంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది

ప్రజలకు వివరించారు.ప్రజలు అందరూ ఎంతో ఆనందంగా స్పందించడంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల పట్ల తాము పూర్తిగా సంతృప్తిగా ఉన్నామని తెలిపారు.అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ... ప్రజల ఆశల్ని నెరవేర్చే విధంగా తమ కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని హామీ ఇచ్చారు.





## నీలకంఠాపురం దేవస్థానములను సందర్శించిన మాజీ మంత్రి జానారెడ్డి

కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్లు,నాయకులతో అయన కాసేపు ముచ్చటించారు.అనంతరం రఘువీరా నివాసం చేరుకుని విందు భోజనంలో పాల్గొన్నారు.తన స్వగ్రామమైన నీలకంఠాపురం తొలిసారిగా విచ్చేసిన మాజీ మంత్రి జానారెడ్డికి పెద్దాయన శాలువాకప్పి, పూలహారం వేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో,మాజీ ఎమ్మెల్యే సుధాకర్,మండల కన్వీనర్లు టీవీఎస్ మంజునాథ్,మందలపల్లి నాగరాజు,లోకేష్,గౌడప్ప,కాంట్రాక్టర్ రంగనాథ్ తదితరులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా గుంతకల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారం



గుంతకల్లు మార్కెట్ యార్డ్ చైర్పర్సన్‌గా వైస్ చైర్మన్‌గా రాణా ప్రతాప్‌లు ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల ప్రజల పార్టీ అని, బడుగు బలహీన వర్గాల వారిని రాజకీయంగా ఎదిగేందుకు ఎన్నో అవకాశాలు ఇచ్చి ప్రోత్సహించిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి చెంది, దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని, పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదరిక నిర్మూలనకు ఎంతో కృషి చేస్తుందని కొనియాడారు. నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎంపిక అయిన సుగాలి లక్ష్మీదేవి కి,వైస్ చైర్మన్ రాణా ప్రతాప్ మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ కి ఎంపి అభినందనలు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, యువ నాయకులు, ఎమ్మెల్యే తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ , గుమ్మనూరు సోదరులుగుమ్మనూరునారాయణస్వామి , గుమ్మనూరు శ్రీనివాసులు , డాక్టర్ హిమబిందు ,టిడిపి పార్టీనాయకులు, ప్రతాప్ , ఎం కె చౌదరి ,ఎస్ఎం భాష , హాస్పిటల్ కమిటీ మెంబర్ నరసింహులు ,



యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్, మొదలైన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏ.పి.జే. అబ్దుల్ కలాంకు నివాళులు

**– పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

**పుట్టపర్తి జూలై 27 మనం న్యూస్ :**
మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అబ్దుల్ కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ అబ్దుల్ కలాం కేవలం ఒక శాస్త్రవేత్త , రాజనీతిజ్ఞుడు మాత్రమే కాదని, ఆయన ఒకస్ఫూర్తిదాయక గొప్పవ్యక్తి అని, యువతకు ఎంతో ఆదర్శం, మరియు కలలను సాకారం చేసే మార్గదర్శకుడు "కలలు కనండి, ఆ కలలను నిజం చేసుకోవడానికి అవిరళ కృషి చేయండి" అన్న అబ్దుల్ కలాం సందేశం మనందరిలో ఒక స్ఫూర్తిని కలిగిస్తోంది. ఆయన జీవితం మరియు ఆలోచనలు మనకు ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తాయి. కఠినమైన పరిస్థితులను కూడా అధిగమించి, అసాధ్యాన్ని సాధ్యం చేయవచ్చునని సమాజానికి నిరూపించిన వ్యక్తిగా అబ్దుల్ కలాం ఉదాహరణగా నిలిచారని,డాక్టర్ కలాం స్ఫూర్తితో, మనం మన దేశం కోసం, భవిష్యత్ తరాల కోసం ఎలాంటి కలలు కనవచ్చు? విద్య, సాంకేతికత, సమాజ సంక్షేమం, మరియు స్థిరమైన అభివృద్ధి వంటి రంగాల్లో ఆవిష్కరణలతో మనం దేశాన్ని మరింత శక్తివంతం చేయవచ్చు. యువత ఆయన బోధనలను ఆదర్శంగా తీసుకొని, సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావడానికి, శాస్త్రీయ ఆలోచనలతో ముందుకు సాగాలి. కలలను సాకారం చేయడానికి కఠోర శ్రమ, నిబద్ధత, మరియు సమష్టి కృషి అవసరమని ప్రేరణ కలిగించారని, డాక్టర్ కలాం ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని, మనం ఒక బలమైన, సమృద్ధమైన భారతదేశాన్ని నిర్మించే దిశగా అడుగులు వేద్దామని, ఆయనకు మన శ్రద్ధాంజలి అర్పిస్తూ, ఆయన కలల భారతాన్ని సాకారం చేయడానికి మనం కృషి చేద్దాం ఆయన బాటలో పయనిద్దామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు.



## అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అంతులేని అవినీతి..

సమీక్షలు నిర్వహిస్తున్నారు. అనకా పల్లిలోని ఎన్టీఆర్ ఆసుపత్రిలో పలు అక్రమాలకు పాల్పడిన 22 మంది వైద్యులు, నర్సులపై శీఘ్రగతిన విచారణ చేపట్టాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సంబంధిత ఉన్నత అధికారులను ఆదేశించారు. వివరాల్లోకి వెళ్తే....అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పలు అక్రమాలు జరుగుతున్నాయన్న విశ్వసనీయ సమాచారంతో 2020 ఫిబ్రవరి లో అవినీతి నిరోధక శాఖ వారు ఆకస్మిక తనిఖీలు చేపట్టి పలు అక్రమాలపై నివేదికలు సమర్పించడం జరిగింది. ప్రభుత్వాసుపత్రుల్లో గత వైసిపి ప్రభుత్వ హయాంలో నెలకొన్న పరిస్థితికి అద్దంపట్టిన ఏసీబీ నివేదిక మేరకు క్రమశిక్షణా చర్యల్ని చేపట్టేందుకు అప్పటి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్, మరో తొమ్మిది మంది వైద్యులు, 12 మంది హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సుల అక్రమాలపై శీఘ్ర గతిన విచారణ చేపట్టాలని రాష్ట్ర,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు.
అక్రమాలు–వైఫల్యాలు : ముఖ్యంగా లైసెన్స్ లేకుండా క్యాంటీన్ నిర్వహణ, భోజనం అందించాల్సిన రోగుల వివరాల్ని అందించక పోవడం, ఆహార సరఫరా నాణ్యత పట్ల నిర్లక్ష్యం చేయడం జరిగింది. నియమాలకు భిన్నంగా సివిల్ పనుల్ని కట్టబెట్టడం, వైద్యులు, ఇతర సిబ్బంది హాజరును నియంత్రించలేదు. పర్యవేక్షణలో పూర్తిగా విఫలమైన అప్పటి డిసిహెచ్‌యస్ పై భారీ జరిమానా విధించేందుకు నిర్ణయించారు.విచారణ నిర్వహించిన ఏసీబీ అధికారులు గత జూన్ నెలలో ఇచ్చిన తమ నివేదికలో పేర్కొన్నారు. ఈ విషయాల్లో నిర్లక్ష్యం వహించడంతో పాటు తమ తమ విధుల నిర్వహణలో వైఫల్యం చెందిన మరో 9 మంది వైద్యులపై కూడా క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని ఏసీబీ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. 12 మంది హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులపై కూడా క్రమశిక్షణా చర్యల్ని చేపట్టాలని ఏసీబీ కోరింది. ముఖ్యంగా ప్రభుత్వ అస్పత్రిలో ఇన్‌పేషెంట్లను ఎక్కువగా చూపడంతో పాటు, రోగులకిచ్చే భోజనం నాణ్యతపై నిర్లక్ష్య వైఖరిని అవలంభించారు. డైట్ చార్ట్‌ను ప్రదర్శించక పోవడం, మందుల సరఫరా, వినియోగం వివరాల్ని సరిగా చూపలేదు. తమ విధుల్ని సరిగా నిర్వహించక పోవడం వంటి లోపాల కారణంగా వీరిపై చర్యలు చేపట్టాలని ఏసీబీ అధికారులు తమ నివేదికలో సూచించారు. ఈ నివేదికలో వెల్లడైన అప్పటి పరిస్థితిపై వెంటనే విచారణ చేపట్టాలని,ఈ మేరకు తగు క్రమశిక్షణా చర్యలు చేపట్టి వారిని తగు విధంగా శిక్షించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు.దీంతో పాటు రూ.74,000 మేరకు వాహన ఇంధనం వినియోగంలో తప్పుడు లెక్కలు చూపిన డ్రైవరు, డ్రెస్సింగ్ పనులు చేసిన కాంట్రాక్టు శానిటేషన్ వర్కర్ పై కూడా తగు క్రమశిక్షణా చర్యల్ని చేపట్టాలని మంత్రి ఆదేశించారు.రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతల్ని చేపట్టిన అనతికాలంలోనే ప్రభుత్వాసుపత్రుల్లో నెలకొన్న పరిస్థితుల్ని గమనించి ఆందోళన చెందిన సత్యకుమార్ యాదవ్ మార్పుకోసం ప్రయత్నాలు మెదలు పెట్టారు. వైద్య సిబ్బంది హాజరు, రోజువారీ ఓపీ, ఐపి సేవల నిర్వహణ, అవినీతిని అరికట్టడానికి చేపట్టాల్సిన చర్యలు మొదలైన వాటిపై తరచూ సమీక్షలు జరిపి ఉన్నతాధికారులకు తగు ఆదేశాలిస్తున్నారు. ఫలితంగా వైద్యుల హాజరు, వివిధ సేవల నిర్వహణ, డయాగ్నస్టిక్ పరీక్షలు, పడకల వినియోగం వంటి విషయాల్లో స్పష్టమైన మార్పు కన్పించింది.క్షేత్ర స్థాయిలో వివిధ ఆరోగ్య పథకాల అమలు, వైద్య సిబ్బంది పనితీరు పర్యవేక్షణ వంటి విషయాల్లో జిల్లా స్థాయి అధికారులైన డిఎంహెచ్వోలు,డి.సి.హెచ్.యస్.అధికారులనే బాధ్యుల్ని చేస్తామని, నిర్లక్ష్యం చేసేవారిపై చర్యల్ని తీసుకుంటామని వారితో ముఖాముఖిగా నిర్వహించిన సమావేశాల్లో మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ మేరకు గతేడాదిలో పనితీరు ఆధారంగా పలువురు జిల్లా స్థాయి వైద్యాధికారుల నియామకాలు చేశారు. సరిగా పనిచేయని వారిని తొలగించి స్పష్టమైన సందేశాన్నిచ్చారు. అక్రమాల్ని అరికట్టే దిశగా ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, ఆఫీస్ సూపరింటెండెంట్లు, అకౌంటెంట్లు వంటి వారిని వేరే కార్యాలయాలకు బదిలీలు చేశారు. ఉన్నత స్థాయిలో పలు ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లను కూడా ప్రతిభ ఆధారంగా మార్చడం,నియమించడం జరిగింది.గత వైసిపి ప్రభుత్వ హయాంలోని పరిస్థితిని వెల్లడిస్తూ ఏసీబీ ఇచ్చిన నివేదిక నేపథ్యంలో ప్రభుత్వాసుపత్రుల్లో మార్పు తెచ్చేందుకు మరింత పటిష్టమైన చర్యల్ని చేపట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు.

# ఏగువ గంగంపల్లి ఎస్సీ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**గోరంట్ల జులై 27 మనం న్యూస్ :** గోరంట్ల మండలం ఎగువ గంగంపల్లి పంచాయతీ గంగంపల్లి ఎస్సీ కాలనీ లో ఆదివారంఎస్సీ కాలనీ వాసుల మండల ఎమ్మార్పీఎస్ యం ఈ యఫ్ నాయకుల ఆధ్వర్యంలో భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. గోరంట్ల మండలం వానవోలుకు చెందిన వాల్మీకి బుట్టెన్న గారి సోమశేఖర్ సొంత నిధులతో డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని అందజేశారు. విగ్రహ ప్రదాత గొప్పతనాన్ని గౌరవిస్తూ గ్రామస్తులు అతనికి ధన్యవాదాలు తెలిపారు.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కోసం గంగంపల్లి నరసింహులు, సుబ్బరాయుడు,బాయిగడ్డ సూరి, వెంకటరమణ, గంగాద్రి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వానవోలు నారాయణప్ప, సైకిల్ నరసింహప్ప మందలపల్లి గంగన్న, పుట్ట గుండ్లపల్లి రామకృష్ణ, చౌడప్ప తదితరులు అహర్నిశలు శ్రమించి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సఫలీకృతులు అయ్యారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని అంగ రంగ వైభవంగా నిర్వహించే క్రమములో వివిధ గ్రామాల వారు తప్పెట వాయిద్యాలతో సందడి చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రపంచ మేధావి, రాజ్యాంగ సృష్టికర్త, మాదిగల ముద్దుబిడ్డ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించి విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అంటరానితనంపై అలుపెరుగని సమరం చేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని'అంబేద్కర్ దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ తన జీవిత కాలం చేసిన పోరాటం మరువలేనిదని, అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చిరస్థాయిగా నిలిచిపోయిందని,డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్న్యాయవాదిగా,ఆర్థికవేత్తగా, రాజకీయ వేత్తగా, సామాజిక సంస్కర్తగా భారతీయులకు పరిచయం చేయక్కర్లేని పేరని, అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుందని, అంటరానితనంపై ఆయన పూరించిన సమరశంఖం నేటికీ ఆగ్రహజ్వాలలు పెల్లుబుకుతూనే ఉందని దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడాయనని'కుల, మత రహిత ఆధునిక భారత దేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారని, దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిదని, చిన్ననాటి నుంచే తాను ఎదుర్కొన్న అంటరానితనాన్ని ఎవరూ ఎదుర్కోకూడదని అణగారిన వర్గాలకు అండగా నిలబడ్డారని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 1891లో ఏప్రిల్ 14న మధ్య ప్రదేశ్ రాష్ట్రంలోని అంబవాడేలో రామ్ జీ, భీమా బాయి దంపతులకు జన్మించారు. తండ్రి రామ్ జీ బ్రిటీష్ భారతీయ సైన్యంలో సుబేదార్‌గా పని చేసేవారు. అంబేద్కర్ చిన్ననాటి నుంచి అంటరానితనాన్ని ఎదుర్కొన్నారని, మెహర్ కులానికి చెందిన ఆయణ్ని అప్పట్లో పాఠశాల గది బయట కూర్చోపెట్టేవారని,ఇలా అగ్రకులాలవారి ఆధిపత్య పోరుని తట్టుకుని 1900లో ప్రభుత్వ పాఠశాలలో చేరారని,. అక్కడ హేళనలు, అవమానాలపై తిరగబడ్డారని, ఈ వివక్షలన్నింటినీ ఎదుర్కొంటూ మెట్రిక్యులేషన్ అత్యధిక మార్కులతో పాసయ్యారని ఆయనను కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌సుశీలవెంకటకృష్ణారెడ్డి,ఎంపీటీసీకి వెంకట రంగారెడ్డి ,భూమిరెడ్డి, రవీందర్ రెడ్డి ,రామిరెడ్డి,డి. భాష, విగ్రహ దాత బుట్టెన్న గారి సోమశేఖర్ తండ్రి రంగప్ప, వెంకటరామప్ప, ఆంజనేయులు ,లక్ష్మీ నరసింహ, లక్ష్మీనరసు, నాగరాజు ,శంకర, సురేష్, కదిరప్ప, చలపతి, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, మద్దిలేటి, ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు మధుసూదన్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దండోరా నారాయణ, సైకిల్ నరసింహులు, మందలపల్లి గంగన్న, పూజారి నరసింహులు, ఎల్ఐసి శ్రీనివాసులు, నాగేష్, త్రివిక్రమరావు, తిరుపాలు, సూర్యనారాయణ, గంగంపల్లి ఎస్సీ కాలనీవాసులు గంగాద్రి సుబ్బరాయుడు సోమప్ప, సూరప్ప, రమణప్ప ఏ, మణప్ప కిష్టప్ప, వెంకటేష్, తిప్పన్న,గంగంపల్లిగ్రామపెద్దలు ఎస్సీ కాలనీవాసులు దదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# సత్ప్రవర్తనతో మెలగాలి.. నేర ప్రవృత్తికి స్వస్తి పలకండి

– రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేసిన పోలీసులు




**పుట్టపర్తి జూలై 27 మనంన్యూస్ :** జిల్లా ఎస్పీ వి రత్న ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు ఆదివారం అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని , అటువంటి వాటికి స్వస్తి పలికి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని పోలీసు అధికారులు హెచ్చరించారు.



# చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు : ఎస్సై




**పెద్దవడుగూరు జులై 27 మనంన్యూస్ :** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తాడిపత్రిరోహిత్‌కుమార్‌చౌదరిసూచనల మేరకు ఆదివారము. పెద్దవడుగూరు మండలంలోని ఫ్యాక్షన్ గ్రామాలలో ఉన్న రౌడీ షీటర్లను పెద్దవడుగూరు పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి.వారితోఎస్ఐసమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఫ్యాక్షన్ గ్రామాలలో. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించిన.అతిక్రమించినవారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎవరైనా నేరాలుకు పాల్పడిన నేరాలు పదేపదే పాల్పడిన వారిపై. పిడి యాక్ట్ కేసులు నమోదు అయితాయనికాబట్టిప్రజాజీవనంలోప్రతిఒక్కరూసత్ప్రవర్తనతో. కలిగి.నడుచుకోవాలని చిన్న సమస్యలకు పెద్ద గొడవలు చేసుకోరాదని. ఏదైనా సమస్య వస్తేపోలీసులనుసంప్రదించాలనిగొడవ లు సృష్టించే వారిపై వారి. కదలికలపై నిఘా ఉంచబడుతుందని. రౌడీ షీటర్లకు. కౌన్సిలింగ్ చేసి. హెచ్చరించారు

# ఉభయసభల మైనార్టీ సంక్షేమ కమిటీ సభ్యుడిగా అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి

– అల్పసంఖ్యాక వర్గాల అభ్యున్నతి కోసం పని చేస్తా..ఎమ్మెల్యే దగ్గుపాటి – అర్బన్ నియోజకవర్గంలో మైనార్టీలకు సహాయపడే అవకాశం వచ్చింది



**అనంతపురం జులై 27 మనంన్యూస్‌ప్రతినిధి :** ఉభయ సభల సంయుక్త కమిటీల్లో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటికి చోటు దక్కింది. తాజాగా రాష్ట్ర శాసనసభ, శాసన మండలికి, ఉభయ సభలకు సంయుక్త కమిటీలను నియమించారు. శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజ్ సంయుక్త కమిటీ లను, మండలి చైర్మన్ శాసన మండలి కమిటీలను నియమించారు. 2025–26 సంవత్సరానికి సంబంధించిన వ్యవహారాలను ఈ కమిటీలు పర్యవేక్షించ నున్నాయి. ఇందులో మైనార్టీ సంక్షేమ కమిటీలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు చోటు దక్కింది. ఈ సందర్భంగా ఆయనకు పలువురు నాయకుల, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు. అల్పసంఖ్యాక వర్గాల అభ్యున్నతి కోసం పని చేసే అవకాశం తనకు లభించిందని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. తనకు ఈఅవకాశంకల్పించినశాసనసభస్పీకర్ అయ్యన్న పాత్రుడు, మండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అర్బన్ నియోజకవర్గంలోమైనార్టీలు అత్యధిక సంఖ్యలో ఉన్నారని వీరికిసాయం చేసేందుకు తనకు అవకా శం లభించిందన్నారు.వీరి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.



# ఏఎస్ఐ నుంచి ఎస్సైగా పదోన్నతి పొందిన సూర్యనారాయణకి శుభాకాంక్షలు



**కళ్యాణదుర్గం జులై 27 మనం న్యూస్ :** కళ్యాణ్ దుర్గంలో వివిధ పోలీస్ స్టేషన్లో తనకంటూ ఒక మంచి పేరు గుర్తింపు తెచ్చుకున్నటువంటి ప్రజలకు అందుబాటులో ఉండి వారి వారి సమస్యలను చాలా చాకచక్యంగా తన అనుభవంతో పరిష్కరిస్తూ తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న మంచి పేరు సంపాదించుకున్నటువంటి మన వాల్మీకి ముద్దుబిడ్డ ఏఎస్ ఐ నుండి ఎస్సైగా పదోన్నతి పొందిన ఇవే మా శుభాకాంక్షలు అలాగే పోలీస్ శాఖ వారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అలాగే మరొకసారి మన వాల్మీకి ముద్దుబిడ్డ సూర్యనారాయణకి వాల్మీకి తరపునుంచి సన్మానం నా కార్యక్రమం శుభాకాంక్షలు తెలిపారు. కళ్యాణదుర్గం వాల్మీకి నాయకులు బిక్కి గోవిందరాజులు వాల్మీకి మంజునాథ్ బండి సుధా తలారి చరణ్ తలారి శ్రీకాంత్ చిరంజీవి సునీల్ సురేష్ కుమార్ కళ్యాణ్ దొడగట్ట మురళి పృథ్వి వెంకీ మరియు వాల్మీకి కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మందలపల్లి మాదిగ బిడ్డలు

**గోరంట్ల జూలై 27 మనంన్యూస్ :** గోరంట్ల మండలం ఎగువ గంగంపల్లిలో ప్రపంచ మేధావి, బడుగు బలహీన వర్గలా ఆశా జ్యోతి, మాదిగల ముద్దు బిడ్డ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి గోరంట్ల మండలం మందలపల్లి పంచాయతీ చంద్రాయప్ప, నాగరాజు,ఎట్టి నరసింహులు,వెంకటేశులు, గంగాధర శశి కుమార్, నరసింహాప్ప,నాగప్ప,ఏపి యం నారాయణ, నాగరాజు, నరసింహులు,ఆటో మనోహర్, నరసింహ లు తదితర మాదిగలు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు.



# ఎరుకుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా దేవరకొండ ఉమాశంకర్



**గోరంట్ల జులై 27 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఎరుకల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శ్రీసత్య సాయి జిల్లా ఎస్టిఎస్సి విజిలెన్స్ మానిటింగ్ కమిటీ మెంబర్ గోరంట్ల పట్టణానికి చెందిన చెందిన దేవరకొండ ఉమా శంకర్ ఎంపిక చేసినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుంభా రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా దేవరకొండ ఉమా శంకర్ మాట్లాడుతూ తన పైన నమ్మకంతో ఆంధ్రప్రదేశ్ ఏరుకుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాష్ట్ర నాయకులు ఎన్నుకున్నారు వారు నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎరుకల జాతి అభివృద్ధి ,ఎరుకల జాతి ఐకమత్యం ,జాతి హక్కు సాధన కోసం ,సామాజిక సేవ దృక్పథంతో అభివృద్ధి ధ్యేయంగా ,జాతి ఉనికి ఆత్మగౌరవాన్ని కాపాడు కోసం సంఘం బలోపేతనానికి కృషి చేస్తానన్నారు రాష్ట్ర అధ్యక్షులు కుంభా రాంబాబు కమిటీ సమిష్టి నిర్ణయం మేరకు జాతికి సంఘానికి అవసరమని భావించి తనను ఆంధ్రప్రదేశ్ ఎరుకల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించానన్నారు,తన ఎంపికకు చేసిన రాష్ట్ర అధ్యక్షులు కుంభారావు బాబు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాకే చిరంజీవి రాష్ట్ర కమిటీ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఏపీ గ్రంథాలయ పరిషత్ సభ్యునిగా రాసాని వెంకటరామయ్య



**అనంతపురం, జూలై 27 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ సభ్యునిగా ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ రాసాని వెంకటరామయ్య నియ మితుల య్యారు. పాఠ శాల విద్యా శాఖ ఈ మేరకు ఆదివారం జిఓ నెం.262 విడుదల చేసింది. ప్రముఖ రచయిత, విశ్రాంత లెక్చరర్, శ్రీ శ్రీ కళా వేదిక తిరుపతి జిల్లా గౌర వాధ్యక్షులు రాసాని గతంలో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సభ్యునిగా పని చేశారు. తిరుపతిలోని శ్రీవెంకటేశ్వర ఆర్ట్స్ కాలేజీలో అసోసియేట్ ప్రొఫె సర్‌గా రిటైర్ అయ్యారు. తన రచనలకుగాను పలు ప్రతిష్టాత్మక అవార్డులు, సత్కారాలను అందుకున్నారు. రాసాని నియామకం పట్ల శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, ప్రజా కళావేదిక ఛైర్మన్ అరవ జయపాల్,ప్రముఖ సినీకవి సురేంద్ర రొడ్డ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## బైక్ చక్రంలో చీర ఇరుక్కుని మహిళ మృతి



**అనంతపురం జూలై 27 మనంన్యూస్ ప్రతినిధి :** రాయదుర్గం–అనంతపురం జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం జరిగిన ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది.. గుమ్మగట్ట మండలం నేత్రపల్లికి చెందిన మసూదమ్మ(40) ఆదివారం తన కుమారుడితో కలిసి బుల్లెట్ మోటార్ సైకిల్ పై కళ్యాణదుర్గానికి బయల్దేరారు. మార్గమధ్యంలోని కదిరంపల్లి సమీ పంలో ఆమె చీరకొంగు బైక్ చక్రం లో ఇరుక్కుపోవడంతో ఆమె కింద పడిపోయారు. తీవ్రంగా గాయపడిన మసూదమ్మ అక్కడి కక్కడే మృతి చెందడం జరిగింది.

## ఏపీ శాసనసభ షెడ్యూల్డ్ కులాల సంఘం కమిటీ సభ్యులుగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఎంపిక పట్ల హర్షం

– సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేసిన రాజు

**మడకశిర,జులై 27,మనంన్యూస్:** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో షెడ్యూల్డ్ కులాల సంఘం కమిటి సభ్యులుగా మడకశిర ఎమ్మెల్యే,టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు ఎంపిక పట్ల మడకశిర కూటమి శ్రేణులు తమ హర్షం వ్యక్తం చేసారు.తనపై ఎంతగానో నమ్మక విశ్వాసంతో తనకు శాసనసభలో షెడ్యూల్డ్ కులాల సంఘం కమిటీ సభ్యులుగా ఎంపిక చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ను ఎమ్మెల్యే మర్యాద పూర్వకంగాకలసి శాలువాకప్పి పుష్ప గుచ్చం అందించి కృతజ్ఞతలు తెలియ జేశారు.మడకశిరఎమ్మెల్యేతోపాటురాజుప్రస్తుతంటీటీడీపాలకమండలి సభ్యులు,శాసనసభ షెడ్యూల్డ్ కులాల సంఘం కమిటి సభ్యుడిగా అదనపు పదవులు దక్కడంపట్లమడకశిరటిడిపిశ్రేణుల్లోఆనందానికిఅవదులే లేకపోవడం విశేషం.



# విఠల విఠల శ్రీ పాండురంగ విఠల

▪ అనే నామస్మరణతో బీపీ నియంత్రణ హార్ట్ అటాక్ రాదట.! ▪ ఎలాంటి రోగాలు కూడా మనిషి దరి చేరవట



**మడకశిర,జులై 27,మనంన్యూస్:** విట్టల విట్టల శ్రీ పాండురంగ విట్టల నామ స్మరణతో భజన,ధ్యానం చేస్తే బీపీ కంట్రోల్,హార్ట్ హటాక్ రాదని,ఎలాంటి రోగాలు మనిషి దరి చేరవనిపుణె లోని వేద విజ్ఞాన కేంద్ర వందలాది హృద్రోగుల మీద ప్రయోగం చేసి ఈ విషయాన్ని నిరూపించింది. ఈ విషయమై ఏషియన్ జనరల్ ఆఫ్ కాంప్లిమెంటరి అండ్ ఆల్టర్నేటివ్ మీడియా అనే అంతర్జాతీయ పత్రికలో ఒక వ్యాసం కూడా ప్రచురితమైంది. విఠ్ఠల అనే పేరులో అపురూపమైన శక్తి ఉంది.విఠ్ఠల నామ స్పందన అంటే స్వరశాస్త్రం గురించి కూడా అనేక పరిశోధనలు జరపడం జరిగింది. ఈ పదాన్ని ఉచ్చరించేటపుడు ఠ్ఠ అనే అక్షరం నుండి వెలువడే శక్తి నేరుగా గుండె మీద అద్భుత పరిణామాన్ని కలిగిస్తుంది అని అధ్యయనం ద్వారా తెలిసింది.రెండు మహాప్రాణాలు,రెండు అల్ప ప్రాణాలు కలిగిన పదమైనందున గుండె మీద ప్రభావం కలుగుతుందని వేద విజ్ఞాన కేంద్ర తెలిపింది. పదిరోజులపాటు, రోజుకు 9 నిమిషాలు శాంత చిత్తంతో విఠ్ఠల నామజపం చేసినా హై బ్లడ్ ప్రెషర్‌తో సహా గుండెకు సంబంధించిన సమస్యలు నివారణ అవుతాయని వేద విజ్ఞాన కేంద్ర మరియు దివంగత ఇనాందార్ హార్ట్ క్లినిక్ బృందాలు వెల్లడించాయి!చప్పట్లు కొడితే ఆరోగ్యానికి మంచిది! అని యోగా నిపుణులు చెబుతున్నారు! కావున పాండురంగ విఠల భగవన్నామస్మరణ చేస్తూ భజన చేయండి మరి!ఆలోచించండి!జయ పాండురంగ ప్రభోవిఠల జగదాధార జయ విఠలపాండురంగ విఠల పండరినాధవిఠల నామ స్మరణాలతో భజన చేస్తే ఎలాంటి రోగాలు మనిషి దరి చేరవని నమ్మక విశ్వాసం.

**సమాచార సేకరణ:**
**కె.సిద్దేశ్ కుమార్ సీనియర్ జర్నలిస్ట్**



## హెూంశాఖ మాజీ మంత్రి తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జానారెడ్డితో సమావేశం

– సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి



**మడకశిర,జులై 27,మనంన్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూంశాఖ మాజీ మంత్రి,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జానారెడ్డి అనంతపురం నగరంలోని మాజీ ఎంపి,ఎమ్మెల్యే అనంతవెంకటరామిరెడ్డి నివాసంలో ఆదివారం మాజీ మంత్రి,కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరెడ్డి హయాంలో ఈ ముగ్గురు నేతలు కీలకంగా వ్యవహరించిన విషయం తెల్సిందే.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత ఆ ముగ్గురు మూడుదిక్కులుగా విడిపోయారు,జానారెడ్డి తెలంగాణ కాంగ్రెస్ నాయకుడిగా, రఘువీరారెడ్డి కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులుగా,అనంత వెంకట రామిరెడ్డి వైఎస్ఆర్సీపీలో చేరి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేగా ఉండి పోయారు. అయినను నేడు తిరిగి ఆ ముగ్గురు అనంతపురంలో అనంత వెంకటరామిరెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి సమావేశం కావడం విశేషం.

## శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి వారికి ప్రత్యేకపూజలు

– భక్తులతో కిటకిటలాడిన హేమావతి శైవ క్షేత్రం



**అమరాపురం,జులై 27,మనంన్యూస్:** నోళంబరాజులు పరిపాలించిన,అతి పురాతనమైన ప్రసిద్ధి గాంచిన శైవ క్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి వారికి శ్రావణమాసం తొలి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవాలయం అర్చకులు సిద్దలింగేశ్వర,మహేష్ స్వాములు తెలిపారు.ఉదయం స్వామికి పంచామృతభిషేకం,రుద్రాభిషేకం తదితర అభిషేకములు జరిపి,ప్రత్యేక అలంకరణ చేసి,నైవేద్యం సమర్పించి,మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం వినియోగించారు. శ్రావణమాసం తొలి ఆదివారం కావడంతో స్వామి దర్శనం కోసం వివిధ సదురా ప్రాంతాలనుంచి భారీ సంఖ్యలో భక్తులు విచ్చేయడంతో హేమావతి క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది.భక్తులు,యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా దేవాలయం ధర్మకర్త కె.కరేగౌడ్ తాగునిటీ సౌకర్యం,తదితర వస్తుల ఏర్పాటు చేయడంతో భక్తులు ధర్మకర్తకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత భక్తులే కాక,కర్నాటక,ఉమ్మడి అనంతపురం జిల్లాలకు చెందిన వివిధ ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పదవీవిరమణ చేసిన ఆర్ఇఎఫ్ నాయకులకు ఆత్మీయ సన్మానం

**అనంతపురం, జూలై 27 మనంన్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఉద్యోగస్తుల సమస్యలపై నిరంతరం పోరాడిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఉద్యోగస్తులు సమస్యలపై రాజీలేని ఉద్యమాలు చేసిన రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వలిగొండ రామకృష్ణ, జిల్లా గౌరవాధ్యక్షుడు కోటి మల్లేష్, రాష్ట్ర కార్యదర్శి యల్లయ్యలకు ఆత్మీయ సన్మానం చేశారు. ఇటీవల పదవీ విరమణ పొందిన ఆర్ఈఎఫ్ నాయకులు మహాత్మా జ్యోతిరావు పూలే, భారత రత్నం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసంనిరంతరం పాటుపడిన వీరు యొక్క ఉద్యమ నేపథ్యాన్ని, వీరు చేసిన త్యాగాలను ఇక్కడ హాజరైన వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకులు, మాదిగ దండోరా రాయలసీమ అధ్యక్షుడు హెచ్.అక్కులప్ప మాదిగ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని ఘన సన్మానం చేసి సభను విజయవంతం




చేశారు. పదవీ విర మణ పొందిన తర్వాత కూడా ఈ వర్గాల కోసం పని చేస్తామని సన్మాన గ్రహీతలు ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రామచంద్ర, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి నాగభూషణ, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముత్యాలరాజు, దాసరి ఆదినారాయణ, మాజీ ఆర్ఈఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏఎస్ఓ తలారి శ్రీనివాసులు, రిజర్వేషన్ సాధికారిక పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జీవీ ఉజ్వల్, రాష్ట్ర స్పోక్స్‌పర్సన్ గోవిందు, మల్లికార్జున, మహమ్మద్ రఫీ, వెంకటేష్, జేఎన్టీయూ నాయకులు ఉమా శంకర్, మైనార్టీ నాయకుడు బాషా, బడుగు బలహీన వర్గాల నాయకుడు చౌడీకి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బలోపేతంనకు పాటుపడాలి

▪ రైతన్న సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి ▪ ఎమ్మెల్యే టీటీడీ సభ్యులు ఎం ఎస్ రాజు





**రొళ్ల,జులై 27,మనంన్యూస్:** రొళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బలోపేతనికి పాటుపడాలని,రైతన్నల సంక్షేమం కోసం ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే,టీటీడీ పాలక మండళి సభ్యులు ఎంఎస్ రాజు తెలిపారు. మండల కేంద్రమైన రొళ్ల సింగల్ విండో సొసైటీ కార్యాలయం ఆవరణంలో ఆదివారం సింగల్ విండో సొసైటీ నూతన అధ్యక్షుడిగా దాసిరెడ్డి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేతో పాటు,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,ఏడిసిసి బ్యాంకు జిల్లా అధ్యక్షులు కేశవరెడ్డి,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత సమితి కన్వీనర్ విఎం పాండురంగప్ప తదితరులు హాజరయ్యారు. రొళ్ళ మండల కేంద్రంలో రైతు రథంలో (ఎద్దుల బండి )లో ఎమ్మెల్యేతో పాటు ముఖ్య అతిథులకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు, ఎద్దుల బండి తోలుతూ రైతులను ఉత్సాహపరిచారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోళ్ళమండల కేంద్రంలో సహకార సంఘం కార్యాలయం ముందు ఖాళీ స్థలంలో వాణిజ్య సముదాయ భవనాలు,సహకార సంఘం భవనం మరమ్మతుకు నిధులు మంజూరుకు చర్యలు చేపట్టానున్నట్లు అయన తెలిపారు. అన్ని నియోజకవర్గాల కన్నా మడకశిర నియోజకవర్గానికి అత్యధిక నిధులు మంజూరు చేస్తామని జిల్లా సహకార సంఘం బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి హామీ ఇచ్చారు. సహకార సంఘం లో రుణాలు తీసుకున్న రైతులకు చెక్కులు పంపిణీ చేసారు. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీకి కష్టపడిన నాయకులకు పదవులు వస్తాయని ఆ విధంగానే మండల కన్వీనర్లుగా పనిచేసిన దాసిరెడ్డికి సింగల్ విండో అధ్యక్షులుగా నియమించడం జరిగిందన్నారు.మడకశిర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దిశగా అడుగులు వేస్తున్న విషయం తెల్సిందే నన్నారు. దీనిలో భాగంగానే సోలార్ ప్రాజెక్టు తీసుకువచ్చామన్నారు. జాతీయ రహదారులు ,అంతర్గత రహదారులు, మిగతా నియోజకవర్గాల కంటే అత్యధిక నిధులు తీసుకొచ్చేందుకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తానన్నారు.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల హామీలు అమలుకు సిఎం చంద్రబాబుబాబు,డెప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్,మంత్రి లోకేష్ ప్రత్యేక కృషి చేస్తున్న విషయం తెల్సిందే నన్నారు.ఇప్పటి ఒకే కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్నను అందరికి తల్లికి వందనం డబ్బులు జమా చేయడం జరిగిందన్నారు.ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ పథకం నిధులు బ్యాంకు లో జమా చేయడం, నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించెందుకు చర్యలు చేపట్టినట్లు అయన వివరించారు. గత ఐదు సంవత్సరాలలో సహకార సంఘాల బ్యాంకులను నిర్వీర్యం చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో మంచి ఆలోచనలు అభివృద్ధి దిశగా పనిచేస్తున్న విషయం తెల్సిందేనన్నారు. రైతులకు అధికారులు సహకార సంఘం అధ్యక్షులు రైతులకు అందుబాటులో ఉంటూ సకాలంలో రుణాలు మంజూరు చేయాల్సిందిగాఅయన కోరారు. రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి సహకార సంఘాల బ్యాంకులు అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారథి రెడ్డి,టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కెఎన్ పల్లి సురేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి,స్థానిక సీనియర్ నాయకుడు విఎం నారాయణ రెడ్డి,మండల కన్వీనర్ జికె ఈరన్న,పార్టీ అనుబంధ కమిటీ సంఘాల నాయకులు, క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు, డీలర్లు, టిడిపి జనసేన బిజెపి నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ఏకలవ్య ట్రైబల్ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడిగా వై. వెంకట రామయ్య ఎంపిక

**అనంతపురం, జూలై 27 మనంన్యూస్ :** ఏకలవ్య ట్రైబల్ ఫెడరేషన్ (ఈటీఎఫ్) ఉమ్మడి అనంతపురం జిల్లాల అధ్యక్షులుగా వై. వెంకట రామయ్యను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ మేరకు ఆదివారం స్థానిక అశోక్ నగర్ నేతాజీ పార్కులో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లాల కమిటీ ఏర్పాటు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ సమాఖ్య వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు నల్లబోతుల కొండయ్య, రాష్ట్ర నాయకులు సుబ్బరాయుడు, విజయ్, నరసింహులు ముఖ్యఅతిథిగాహాజరయ్యారు.ముందుగా ఏకలవ్యుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలలో ట్రైబుల్ సమస్యల సాధనకై వై. వెంకటరామయ్య సుదీర్ఘకాలంగా పోరాడుతూ చిత్తశుద్ధితో తనదైన శైలితో గిరిజనుల



అభివృద్ధి కోసం కృషి చేయడాన్ని అభినందిస్తూ ఆయనను అధ్యక్షుడిగా ప్రకటించడం మాకెంతో గర్వకారణమన్నారు. ట్రైబల్ ప్రజలకు ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు అందరికీ అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు స్పందించి అందరి మన్ననలు పొందడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వై వెంకటరామయ్య మాట్లాడుతూ.. తనకు ఈ బాధ్యత ఇచ్చినందుకు రాష్ట్ర నాయకులకు జిల్లాలోని ఏకలవ్య సంఘం కార్యకర్తలకు అందరికి ప్రత్యేక ధన్యవా దములు తెలియజేశాడు. పదవి ఇవ్వడం పట్ల మరింత బాధ్యత పెరిగిందని శక్తివంచనలేకుండా ఏకలవ్య ట్రైబల్స్ సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చాడు. అనంతరం పలువురు అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, కుల సంఘ పెద్దలు నూతన అధ్యక్షుడిని అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కనగానపల్లి మండలం వేపకుంట గ్రామం నుంచి ఏకలవ్య సంఘం నాయకులు మరియు కంబదూరు మండలం నుంచి ములకనూరు, నూతిమడుగు, తిప్పేపల్లి నుంచి భారీ ఎత్తున పాల్గొన్నారు.

# దుర్గం, సుబ్బర,వారి వివాహానికి హాజరైన తెదేపా,వైసిపి నాయకులు

### నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి



**కూడేరు జూలై 27 (మనంన్యూస్)** : స్థానిక మండల కేంద్రంలోని శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం సమీపమున టిటిడి కళ్యాణ మండపం నందు, పి నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ పార్టీ నాయకుడు దుర్గం జయప్ప. దుర్గం లక్ష్మీదేవి ద్వితీయ పుత్రిక పెండ్లి కుమార్తె కీర్తన, అలాగే నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఐసిడిఎస్ సూపర్వైజర్ సుబ్బర రాజేశ్వరి, సుబ్బర వెంకటరాముడు వీరి ఏకైక పుత్రుడైన పెండ్లి కుమారుడు సాయి తేజ వీరి వివాహము అంగరంగ వైభవముగా భాజా భజంత్రీలతో మేళ తాళాలతో వీరి వివాహం ఘనంగా జరిగినది, నూతన దంపతులను ఆశీర్వదించడానికి, ఉరవకొండ నియోజకవర్గం వ్యాప్తంగా అతిరథ మహారథులు తెలుగుదేశం పార్టీ. వైయస్సార్ పార్టీ నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు వివాహానికి హాజరు కావడంతో ఒకరినొకరు ప్రేమ ఆప్యాయతగా పలకరించ కోవడం అందరినీ ఆశ్చర్యానికి వ్యక్తం చేశారు. అందులో ఆదివారం కావడంతో ప్రభుత్వ అధికారులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల తెదేపానాయకులు, వైయస్సార్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి, వైయస్సార్ పార్టీ బీసీ సెల్ జిల్లా నాయకులు ఈరన్న, కూడేరు మండల ఎంపీపీ నారాయణరెడ్డి, వాల్మీకి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎంపీపీ బ్రహ్మయ్య, వైయస్సార్ పార్టీ వైస్ ఎంపీపీ అరవకూరు దేవా, వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు జల్లిపల్లి దేవేంద్ర, నాగిరెడ్డిపల్లి దామెర్ల చిన్న సుబ్బయ్య, ఇప్పేరు సర్పంచ్ ఓబులేష్,ఎంపీటీసీ రమేష్, వైయస్సార్‌పార్టీ మండల యూత్ నాయకులు కేశన్న, ఇప్పేరు వైస్ ప్రెసిడెంట్ రామాంజనేయులు వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

# 31న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పర్యటన విజయ వంతం చేయండి



**గోరంట్ల జూలై 27 మనంన్యూస్ :** సత్య సాయి జిల్లా పర్యటనలో భాగంగా గురువారం 31వ తేదీన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పర్యటన సందర్భంగా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ ఆదేశాల మేరకు మండలంలోని భారతీయ జనతా పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ,అందులో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు పర్యటన పుట్టపర్తి లో జరగబోయే కార్యక్రమానికి మండలం లోని భారీ ఎత్తున బిజెపి నాయకులు కార్యకర్తలు తరలి రావాలని పిలుపు నిచ్చారు, మండల కన్వీనర్ లక్ష్మీనారా యణ, అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి, నాగరాజ్ యాదవ్, వెంకటాచలం, శంకర్, కచల హరీష్, వడల చంద్ర శేఖర్ రెడ్డి,జెకె జగన్మోహన్ ,అశోక్, కళ్యాణ్, జయరాం నాయక్, వెంకటేష్, రామాంజనమ్మ, పార్వతి బాయ్ లక్ష్మి పార్వతి, స్వప్నపాల్గొన్నారు.

# బాబు పాలనలో మోసం గ్యారెంటీ

### మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులుసైపుల్లా బేగ్



**అనంతపురం, జూలై 27 మనంన్యూస్** : రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజలకు ష్యూరిటీ లేకపోగా మోసం మాత్రం గ్యారెంటీ అని మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు, కార్పొరేటర్ సైఫుల్లా బేగ్ విమర్శించారు. నగరంలోని సాయినగర్‌లో నిర్వహించిన 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ' కార్యక్రమంలో సైఫుల్లా బేగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటిం టికీ వెళ్లి చంద్రబాబు చేసిన మోసాలను వివరించారు. ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని చంద్రబాబు ఎన్నికల ముందు కల్లబొల్లి కబుర్లు చెప్పారన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఇంతవరకు ఇవ్వలేదన్న నిజాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలిన కూటమి ప్రభుత్వం పాలనను నిలదీయటానికి వైసిపి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలమూరు శ్రీనివాస రెడ్డి, గౌస్ బేగ్, మారుతీ నాయుడు, జయరాం నాయక్, రవితేజ, పెన్నుఓబులేసు , స్థానిక నాయకులు హుస్సేన్ పీరా, షైక్ జావీద్, రాజు, ఖాదర్ బాషా, నారాయణ రెడ్డి, అకీబ్, మహబూబ్ బాషా, షాల్మియా, సాదిక్, జాకిర్, సయ్యద్ జావీద్, మనోజ్ పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల అ'పూర్వ' కలయిక

**అనంతపురం, జూలై 27 మనంన్యూస్** : ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఇక్కడే కలిశాము.. చదువులమ్మ చెట్టు నీడలో అంటూ అనంతపురంలోని లిటిల్ ఫ్లవర్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌కు చెందిన 1996-1997 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. దేశ విదేశాల్లో స్థిరపడిన వారితో పాటు వివిధ జిల్లాలో ఉన్న కొందరు విద్యార్థులు ఒక చోట చేరుకుని ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఒకరినొకరు ఆలింగనం, కరచాలనం చేసుకుంటూ నిక్‌నేమ్‌లతో పిలుచుకున్నారు. పాఠశాల రోజుల్లోని తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గడిపారు. 28 ఏళ్ల తర్వాత ఒకరినొకరు చూసుకుని తన్మయత్వంతో మునిగిపోయారు. ఒకరినొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. కాగా త్వరలోనే 1996 -1997 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులంతా కలిసి తమకు పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించి వారి ఆశీస్సులు తీసుకోవాలని నిర్ణయించారు.



## అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం



**కుందుర్పి, జూలై 27,మనంన్యూస్ :** మంగళవారం 20 25న ఉదయం 10గంటలకు జరుగుబోవు అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలనిఆహ్వానంపత్రికలు రిలీజ్ చేయడం జరిగింది.వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో వాల్మీకి భవన్ కళ్యాణదుర్గం అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం జరుపబడును. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు బి. నారాయణ కే.వీ.రమణ జిల్లా అధ్యక్షులు ఆకుతోటిపల్లి నారాయణరెడ్డి ఏ. శ్రీ నివాసులు జిల్లా ప్రధాన కార్యదర్శి హాజరవుతున్నారు. అంశం సాగునీటి ప్రాజెక్టులు విభజన హామీలు వీటిపై చర్చించి భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కొరకై ప్రభుత్వాలపై ఉద్యమించడానికి ఈ సమావేశం నియోజకవర్గంగా నిర్వహించడం జరిగింది. దీనికి సంబంధించిన ఆహ్వాన పత్రికలు విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్. బాబు జిల్లా కార్యదర్శి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక. మండల కన్వీనర్ కురువ హనుమంత రాయుడు వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పాలక్షి ,సింగల్ చైర్మన్ వన్నూరు రెడ్డి, ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షులు తిప్పే స్వామి మహిళా విభాగం తాలూకా అధ్యక్షురాలు బి.నాగలక్ష్మి పాల్గొన్నారు.

## నేడు జరిగే సింగల్ విండో అధ్యక్షులు మద్దన్నకుంటప్ప ప్రమాణ స్వీకా రోత్సవంను జయప్రదం చేయండి



– మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప

**గుడిబండ,జులై 27,మనంన్యూస్:** నేడు సోమవారం మండల కేంద్రమైన గుడిబండలో జరిగే సింగల్ విండో సొసైటీ అధ్యక్షులు మద్దన్నకుంటప్ప ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా గుడిబండ మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ లక్ష్మీనరసప్ప కోరారు. ఆదివారం అయన విలేకరులతో మాట్లాడుతూ నేడు గుడిబండలోని ఏడిసిసి బ్యాంకు ఆవరణంలో మధ్యాహ్నం జరిగే ప్రమాణస్వీకారోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే,టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు,హిందూపురం ఎంపి బికె పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, ఏడిసిసి బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి తదితరులు హాజరవుతారన్నారు. కావున మండలంలోని టిడిపి ప్రతి నిధులు, ప్రజాప్రతి నిధులు,క్లస్టర్,బూత్,యూనిట్ కన్వీనర్లు, నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ,రైతులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాల్సిందిగా మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప కోరారు.

## పుట్టినిల్లు ఆశ్రమం వద్ద అన్నదానం

**అనంతపురం, జులై 27 మనంన్యూస్** : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ డాక్టర్ ఎస్. నిర్మలమురళి, ట్రస్ట్ ఉపాధ్యక్షుడు కవీన్ ఆదిత్య ఆధ్వర్యంలో పుట్టినిల్లు ఆశ్రమం వద్ద పేద ప్రజలకు అన్నదానం చేశారు.ట్రస్ట్ సభ్యులు ప్రవాస భారతీయులు కల్లమడి రవీంద్రనాథ్ సతీమణి రమాదేవి పుట్టినరోజు సందర్భంగా ట్రస్ట్ సభ్యులు శివ రాజా ప్రసాద్, శశికళ దంపతుల కుమార్తె నిర్విఘ్న సాయి పుట్టినరోజు సందర్భంగా.. ఆదర్శనగర్లోని పుట్టినిల్లు ఆశ్రమం వద్ద ఆదివారం పేద ప్రజలకు అన్నదానం చేశారు. అలాగే ట్రస్ట్ సభ్యులు రమాదేవి తండ్రి కీర్తిశేషులు రామకృష్ణ ఐదవ వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూట్రస్ట్ సభ్యుల సహకారంతోనే పేదల ఆకలి తీరుస్తున్నామని సంతోషంగా ఉందని చెప్పారు. మనం ఎన్ని కార్యక్రమాలు చేసిన పేదల ఆకలి తీర్చినప్పుడు ఉన్న సంతృప్తిలో ఏ పనిలోనూ ఉండదన్నారు. పేదల ఆకలి తీర్చడానికి ట్రస్ట్ సభ్యుల సహకారంతో మరింత కృషి చేస్తామని తెలిపారు.వీలున్న ప్రతి ఒక్కరు అన్నదానం చేసి పేదల ఆకలి తీర్చాలని కోరారు.కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మణిదీప్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.




## 12వ పీఆర్సీని వెంటనే అమలు చేసి, ఆర్థిక బకాయిలను చెల్లించాలి



రాష్ట్ర సహాయ అధ్యక్షులు సురేష్ కుమార్ డిమాండ్

**పెనుకొండ జులై 27 మనంన్యూస్ :** 12వ పిఆర్సి ని వెంటనే అమలు చేసి ఆర్థిక బకాయిలను చెల్లించాలని రాష్ట్ర సహాయ అధ్యక్షులు సురేష్ కుమార్ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సత్యసాయి జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెనుకొండ పట్టణం యంయస్అర్ రెసిడెన్సీ నందు జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి స్టడీ సర్కిల్ కు ముఖ్య అతిధిగా రాష్ట్ర సహధ్యక్షులు సురేష్ కుమార్ హాజరై మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలు పూర్తి అయినప్పటికీ 12 వ పిఆర్సిని అమలు చేయకపోవడం ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేయడమే అవుతుందని, అదేవిధంగా పెండింగ్ లో ఉన్న డిఎలతో పాటు ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫ్రెండ్లీ ప్రభుత్వం అని మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ,ఉపాధ్యాయు లకు రావాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లిస్తామని,పీఆర్సీని వెంటనే అమలు చేస్తామని ప్రగల్భాలు పలికి ఇప్పటికి సంవత్సరం గడిచినా ఉద్యోగ,ఉపాధ్యాయుల పట్ల పూర్తిగా నిర్లక్ష్య ధోరణితో ఉందని వారు విమర్శించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో 57 ప్రకారం 2003 డీఎస్సీ వారిని పాత పెన్షన్ విధానంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రభుత్వం ఉపాధ్యాయులను బోధనేతర పనులకు ఉపయోగించుకోబోమని ఒకవైపు చెబుతూనే మరొక వైపు రకరకాల యాప్ లతో,వివిధ రకాల శిక్షణలు,ఇతరత్రా కార్యక్రమాలతో ఉపాధ్యాయులను మానసిక క్షోభకు గురి చేస్తోందన్నారు. ఉపాధ్యాయ సంఘాల అనేక పోరాటాలతో ఉపాధ్యాయ బదిలీలు ముగిసినప్పటికీ రిలీవర్ లేక ఎక్కడి వాళ్లు అక్కడే ఆగిపోవడంతో ఉపాధ్యాయుల్లో నిరాశ, ఆందోళన నెలకొందన్నారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా బదిలీ అయిన ఉపాధ్యా యులను రిలీవ్ చేయుటకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.డీఎస్సీ ఉపాధ్యాయుల నియామకం తర్వాత బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చెయ్యాలనుకుంటే డియస్సీ ఉపాధ్యాయుల సంఖ్యను పెంచితే తప్ప సాధ్యం కాదన్నారు.ఈసమస్యలు పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని,లేని పక్షంలో ఉద్యమ కార్యాచరణ చేసి పోరాటానికి దిగుతామని వారు హెచ్చరిం చారు.ఈ సమావేశంలోయూటీఎఫ్జిల్లాగౌరవఅధ్యక్షులుభూతన్న, జిల్లా కార్యదర్శులు లక్ష్మినారాయణ, శివ శంకర్, క్రిష్టప్ప, నరసింహాప్ప, మాలింగప్ప నగేష్, అజాం బాష, సురేష్, లక్ష్మి పతీ, శ్రీనివాసులు, ముద్ద గిరియప్ప, పాల్గొన్నారు.

## 31వ డివిజన్‌లో.. 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ'



వైసీపీ యువజన విభాగం నగర కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి

**అనంతపురం, జులై 27 మనంన్యూస్ :** రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజలకు ష్యూరిటీ లేకపోగా మోసం మాత్రం గ్యారెంటీ అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నగర కార్యదర్శి పెంచలపాటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని 31వ డివిజన్‌లో 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ' కార్యక్రమం పెంచలపాటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, మహ్మద్ రియాజ్, ఎద్దుల అమర్నాథ్ రెడ్డి, డివిజన్ కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, యువజన విభాగం నాయకులు సాయి ప్రతాప్ రెడ్డి, రాజరత్నం, రంగారెడ్డి ఇంద్రజిత్తు, మనోజ్ కుమార్, రంగారెడ్డి, మహమ్మద్ రియాజ్, మహిళా విభాగం రాజేశ్వరి, లక్ష్మి, అంజలి, రాధాకృష్ణ, భీమేశ్వర్, పెద్దారెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెంచలపాటి బ్రహ్మానందరెడ్డి ఇంటింటికీ వెళ్లి.. చంద్రబాబు చేసిన మోసాలను వివరించారు. ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని చెప్పిన చంద్రబాబు నేటికీ నెరవేర్చలేదన్నారు. అలాగే నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారని.. ఆ ఊసే లేదన్నారు. హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

## టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు



**పెనుకొండ జులై 27 మనంన్యూస్ :** ఓపట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల అబ్దుల్ కలాం విగ్రహ అభివృద్ధి కమీటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆదివారం భారతరత్న, క్షిపణి పితామహుడు, రాజకీయ పార్టీలకు అతీతంగా ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం వర్ధంతిని టిడిపి నాయకుల ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో జన్మించి పేపర్ బాయ్‌గా పనిచేస్తూ విద్యను అభ్యసించాడని,ఈ దేశానికి రాష్ట్రపతిగా ఎన్నో సేవలు అందించారన్నారు. తన జీవిత ప్రయాణం మొత్తం దేశభక్తి మరియు నిత్య విద్యార్థిగా ఉంటూ ఎంతో మంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా మిగిలారని తన చివరి ఘట్టం కూడా విద్యార్థి సదస్సులో విలువైన విద్యా ప్రమాణాలను బోధిస్తూ తుది శ్వాస వదిలిన గొప్ప విద్యావేత్త అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ కన్వీనర్ శ్రీరాములు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, మాజి సింగల్ విండో అధ్యక్షులు లక్ష్మి నారాయణరెడ్డి, మాజి ఎంపీటీసీ సూర్య నారాయణ రెడ్డి,త్రివేంద్ర ,బాబుల్ రెడ్డి ,సుబ్రహ్మణ్యం, బోయ నంజుండ, ఎ.నరేంద్ర , వడ్డి శ్రీహరి,వడ్డి చంద్ర, షఫీక్, నజీర్, ఇక్బాల్,నన్ను, బండా నూర్,బోయ చెంద్రాయుడు, బోయ సోము, బోయ రాము,మల్లికార్జున,మూర్తి ,అబ్దుల్ కలాం విగ్రహ అభివృద్ధి కమిటీ సభ్యులు జాఫర్ వలీ, షమీవుల్లా , కురుబ నంజుండ, పాన్ భాష, ఇబ్రహీం సాబ్, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు , ముస్లిం ఐక్యవేదిక నాయకులు షేక్ రియాజ్, బిజెపి రామకృష్ణ, బిజెపి రామాంజనేయులు, హనుమంతు,దళిత సంఘాల నాయకులు టి రామాంజ నేయులు, ఎమ్మార్పీఎస్ కోనాపురం పెద్దన్న, ఎంఎన్ మూర్తి ఆనంద్,ఆంజనేయులు, డీలర్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

## రాజీలేని విధి నిర్వహణలో ఉన్నతాధికారుల ప్రశంసలు

– చోరి సొమ్ము రికవరీ, లోక దళత్ కేసుల రాజీలు, జనరల్ కేసుల విచారణలో గోరంట్ల సిఐ శేఖర్ బేష్

– జిల్లా ఎస్పీ రత్న, పెనుగొండ డిఎస్పి నరసింగప్ప సమక్షంలో బెస్ట్ సర్వీస్ అవార్డు

**గోరంట్ల జులై 27 మనం న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, దొంగలు దోచుకెల్లిన సొమ్ము రికవరీ, కేసుల విచారణలు వేగవంతం ఇలా అనునిత్యం శాంతి భద్రతల నియంత్రణ కోసం తన కర్తవ్యం లో రాజీలేని విధి నిర్వహణలో ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారూ గోరంట్ల సీఐ బోయ శేఖర్. గోరంట్ల పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్టర్గా బాధితులు స్వీకరించిన నాటి నుంచి నేటి వరకు బోయ శేఖర్ తన విధి నిర్వహణలో ఉన్నతాధికారుల మెప్పు




పొందుతూ ఒకవైపు నేరాల నియంత్రణ, నమోదు అయిన కేసుల్లో వేగవంతమైన విచారణ చేస్తూ శనివారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని పుట్టపర్తిలో జిల్లా ఎస్పీ రత్న చేతుల మీదుగా ఉత్తమ సేవల ప్రశంస పత్రాన్ని శేఖర్ అందుకున్నారు. గోరంట్ల మండల పరిధిలో ఇటీవల పలు రకాల కేసుల్లో నమోదైన చోరీ కేసుల్లో రూ, 28 లక్షలు రికవరీ మరియు స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసులు లోకాదల్ ద్వారా కేసుల రాజీ పరిష్కారం తోపాటు నమోదైన పలు రకాల జనరల్ కేసుల విచారణ వాటి వేగవంతం పై మంచి ఫలితాలు సాధించడంతో జిల్లా పోలీసు అధికారులు అభినందిస్తూ బోయ శేఖర్ కు ఉత్తమ సేవా అవార్డును అందజేసి అభినందించారు.

# అనంతలో సందడి చేసిన హరిహర వీరమల్లు హీరోయిన్ నిధి అగర్వాల్

అట్టహాసంగా చందన వస్త్రాలయం ప్రారంభోత్సవం



**అనంతపురం,జులై 27 మనంన్యూస్ :** హరిహర వీరమల్లు చిత్ర కథా నాయక నిధి అగర్వాల్ ఆదివారం అనంతనగరంలో సందడి చేసింది. నగరంలోని సూర్య నగర్ 80 ఫీట్ రోడ్ లోని చందన వారి వస్త్రాలయాన్ని అటహాసంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హీరోయిన్ నిధి అగర్వాల్, పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, జడ్పీ చైర్పర్సన్ బోయగిరిజ,టిడిపి నాయకులు గంగారామ్ హాజరయ్యారు. 40 సంవత్సరాల అనుభందం కలిగిన చందన సంస్థ ఇపుడు సరికొత్త రూపంలో చందన షాపింగ్ మాల్ పేరుతో కంచి, ధర్మవరం, బెనారస్, పోచంపల్లి, ఇక్కత్, గద్వాల్ పట్టు చీరలు, డెజైనర్ బ్రిడల్ కలెక్షన్స్, చుడిదార్స్, లెహంగాస్, గాగ్రాస్, వెస్టన్ వెర్, జెంట్స్ బ్రాండెడ్ రెడీ మెడ్, జీన్స్, క్యాజువల్ షర్ట్స్, ఫార్మల్ షర్ట్స్, టి షర్ట్స్ అందరికి అందుబాటు ధరలలో మార్కెట్ కంటే 30 శాతం తక్కువ ధరలతో అనంతపురం ప్రజలకు ఒక ప్రపంచ స్థాయి షాపింగ్ అనుభూతి ఇవ్వడానికి వస్తున్నందుకు చాలా సంతోషం గా ఉందని మేనేజింగ్ డైరెక్టర్ మావూరి శ్రీనివాసరావు తెలియజేశారు.





# ఎమ్మెల్యే ఎంఎస్ రాజుకు ఘన సన్మానం

– కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర

**మడకశిర,జులై 27,మనంన్యూస్:** మడకశిర ఎమ్మెల్యే,టీటీడీ పాలకమండలి సభ్యులు,ఏపీ శాసనసభలో షెడ్యూల్డ్ కులాల కమిటీ సభ్యులు ఎంఎస్ రాజును 17వ వార్డు కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం సాయంత్రం మాదిగ సోదరులు రాజుకు శాలువా కప్పి,పూలహారం వేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్బంగా కౌన్సిలర్ శుభద్ర నాగేంద్ర మాట్లాడుతూ మన ఎమ్మెల్యే రాజును శాసన సభలో షెడ్యూల్డ్ కులాల కమిటీ సభ్యులుగా ఎన్నికైన శుభ సందర్బంగా పట్టణంలోని మాదిగ సోదరులు ఎమ్మెల్యే రాజును ఘనంగా సత్కరించడం జరిగిందన్నారు.అదేవిదంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టడం జరిగిందన్నారు.టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తిని కూడా ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మడకశిర పట్టణం నకు చెందిన దళిత నాయకులు నాగేంద్ర, టి.సుబరాయుడు,సి. నారాయణప్ప,టౌన్ ప్రెసిడెంట్ నాగరాజ్. నాయకులు దేవరాజు,వైజాగ్ రమేష్, మంజునాథ్, రవి, ప్రకాష్. నాగరాజు,సురేష్, హేమంత్ కుమార్,నాగేంద్ర,నరేంద్ర,ఈశ్వర్,అనిల్, కృష్ణ,మంజు, చక్రి, శివ, మంజునాథ్, అశోక్, వేణు,తదితరులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియా సాగు రైతుకు శ్రేయస్కరమేనా

యూట్యూబ్, సోషల్ మీడియాలో వచ్చే వీడియోలు,సమాచారం ఆధారంగా రైతు అవలంబిస్తున్న సాగు విధానాలు రైతుకు లాభాన్ని కలిగిస్తున్నాయా లేక నష్టాన్ని చేకూరుస్తున్నాయా అనేది నేడు రైతులకు ప్రశ్నార్ధకంగా మారింది



**గార్లదిన్నె జులై 27 మనం న్యూస్ :** ఇటీవల కాలంలో వ్యవసాయ రంగంలో చోటు చేసుకుంటున్న పెను మార్పులతో పాటు మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ విస్తరణ వల్ల సోషల్ మీడియా గ్రామ గ్రామానికి చేరువైంది, రైతుకు కూడా ఇవి అందుబాటులోకి వచ్చాయి,యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి వేదికలపై లక్షలాది వ్యవసాయ సంబంధిత వీడియోలు హల్‌చల్ చేస్తున్నాయి.రైతులు తమ అనుభవాలు, ప్రయోగాలు, లాభనష్టాలను పంచుకుంటున్నారు. ఇది ఒక మంచి పరిణామం. కానీ ఇదే సోషల్ మీడియా కొన్నిసార్లు రైతులకు శాపంగా మారుతున్న అనుభవాలు కూడా వెల్లడి అవుతున్నాయి.

లాభంగా మార్చే అంశాలు: విస్తృత అవగాహన: విభిన్న రాష్ట్రాల్లోని రైతుల విజయ గాథలు, పద్ధతులు తెలుసుకునే అవకాశం లభిస్తోంది. కొత్త సాగు విధానాలు, నీటి పొదుపు సాంకేతికత, మట్టికి అనువైన పంటలు వంటి అంశాలపై అవగాహన పెరుగుతోంది.

ప్రత్యక్ష మార్కెటింగ్:ఉత్పత్తులను నేరుగా మార్కెట్‌కు చేరువ చేయడం, యాంత్రీకరణ, స్మార్ట్ ఫార్మింగ్, డిజిటల్ మార్కెటింగ్ వంటివి తెలుసుకునే అవకాశం కలుగుతోంది.

ఆత్మవిశ్వాస పెరుగుతుంది:వీడియోల ద్వారా ఇతర రైతుల విజయాలు చూసినప్పుడు నూతన ప్రయోగాల పట్ల ఆసక్తి, ధైర్యం పెరుగుతోంది. తక్కువ పెట్టుబడిలో ఎక్కువ దిగుబడి సాధించిన విషయాలు కృషికి ప్రేరణగా మారుతున్నాయి.

నష్టాన్ని చేకూర్చే అంశాలు: వాస్తవాలు లేని వీడియోల మాయ ఒక ఎకరంలో పంట వేసి ఐదు లక్షలు సంపాదించాం"ఈ మందు వాడితే మూడు రెట్లు దిగుబడిఈ కంపెనీ ఉత్పత్తి వాడితే ఎన్నో అద్భుతాలు జరుగుతాయిఇలాంటి టైటిళ్లు ఆకర్షణీయంగా ఉండి వైరల్ అవుతున్నాయి. అయితే వీటిలో చాలావరకు వాస్తవాలు ఉండవు . ఇవి ఎడిటెడ్ వీడియోలు, స్పాన్సర్డ్ ప్రమోషన్లు కావడం వల్ల రైతులు మోసపోతున్నారు.

స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకపోవడం:యూట్యూబ్‌లో ఏదైనా పద్ధతి చూసి అదే విధంగా చేపట్టే ప్రయత్నంలో – నేల రకం, వాతావరణం, నీటి లభ్యత, మార్కెట్ డిమాండ్ వంటి కీలక అంశాలు, స్థానిక పరిస్థితులనురైతులు పక్కన పెట్టేస్తున్నారు. ఫలితంగా నష్టాల పాలు అవుతున్నారు.

మోసపూరిత ప్రచారాల పెరుగుదల:కొన్ని కంపెనీలు తమ ఉత్పత్తుల ప్రచారానికోసం 'ఇన్‌ఫ్లుయెన్సర్ల'ను ఉపయోగిస్తున్నాయి. వాటిని వాస్తవంగా భావించి రైతులు నమ్ముతున్న పరిస్థితి అది రైతు ఆర్థిక స్థితిని దెబ్బతీస్తోంది.

నిజ నిర్ధారణ అవసరం : సోషల్ మీడియాలో చూసిన దాన్ని వెంటనే అమలు చేయకూడదు.ప్రాంతీయ వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తల సలహా తీసుకోవాలి.చిన్న స్థాయిలో మొదట ప్రయోగించాలి. ఫలితాలు అనుకూలంగా ఉన్నప్పుడు మాత్రమే పెద్ద స్థాయిలో సాగు చేయాలి.ఉత్పత్తులకు లైసెన్స్ ఉందా? ప్రభుత్వ అనుమతి ఉందా? ఇతర రైతుల అభిప్రాయాలేంటి? అన్నవి పరిశీలించాలి.

సమతుల్యతే విజయానికి మార్గం : సోషల్ మీడియా వ్యవసాయ రంగానికి శక్తివంతమైన మిత్రుడు , నిజమైన సమాచారం, సరైన మార్గ దర్శనం అందితే ఇది రైతుల అభివృద్ధికి అద్భుత వేదికగా మారుతుంది. అయితే అవాస్తవాల వల్ల మాత్రం రైతుకు తీరని నష్టం జరిగే ప్రమాదం ఉంది.రైతులు విజ్ఞతతో, పరిశీలనతో, నిష్పక్షపాత ఆలోచనతో సోషల్ మీడియా ఉపయోగిస్తే ఇది సాగులో కొత్త మార్గాలు, కొత్త అవకాశాలను చూపగలదు రైతులు తెలుసుకోవాల్సింది.. సోషల్ మీడియాలో చూసినదానిని అంతా గుడ్డిగా నమ్మకా స్థానిక పరిస్థితులను నేల రకాన్ని, నీటి లభ్యతను,వాతావరణ పరిస్థితులను, మార్కెట్‌ను పరిగణలోకి తీసుకుని – స్థానిక పరిజ్ఞానం, శాస్త్రీయ సమాచారం ఆధారంగా ముందడుగు వేస్తే మాత్రమే రైతుకు ఆర్థికంగా లబ్ది చేకూరుతుంది.

**జి. అజయ్ కుమార్ వ్యవసాయ నిపుణులు**



# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పర్యటనను విజయవంతం చేయండి

బీజేపీ జిల్లా అధ్యక్షులు జి.యం. శేఖర్ పిలుపు



**ధర్మవరం జులై 27 మనంన్యూస్ :** ఈ నెల 31న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.యన్. మాధవ్ సత్యసాయి జిల్లాలో పర్యటించ నున్నారని, ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా బీజేపీ అధ్యక్షులు జి.యం. శేఖర్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయంలో ధర్మవరం నియోజక వర్గానికి చెందిన అన్ని మండలాల బీజేపీ అధ్యక్షులు, ప్రముఖ బీజేపీ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా బీజేపీ అధ్యక్షులు జి.యం.శేఖర్ మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.యన్. మాధవ్ తొలిసారిగా జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో, ఆయనకు ఘన స్వాగతం పలికేలా బీజేపీ కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో ముందంజ వేయాలన్నారు.రాష్ట్ర స్థాయిలో పార్టీ మార్గదర్శకత్వాన్ని అందిస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జిల్లాలో పర్యటించనుండడం శుభ పరిణామమన్నారు.ఈ పర్యటన బీజేపీ కార్యకర్తల ఐక్యత, శ్రద్ధను చాటిచెప్పేలా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్ కుమార్,జన సమీకరణ ఇంచార్జ్ సుదర్శన్, ఉత్తమ్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబిలేసు, పట్టణ బీజేపీ అధ్యక్షులు చంద్రశేఖర్,జిల్లా ఉపాధ్యక్షులు జింకా. రామాంజి నేయులు,రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షుడు భాస్కర్, తాడిమర్రి మండల అధ్యక్షుడు రాము, ముదిగుబ్బ మండల అధ్యక్షుడు అంజన్ రెడ్డి,ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, మైనార్టీ నాయకులు నబి రసూల్, జమీర్, బిజెపి నాయకులు గిర్రాజు నగేష్, పోతు కుంటరాజు,భక్తవత్సల నాయుడు, నాగభూషణ, మల్లికార్జున, గొట్లూరు అనిల్, చంద్రమౌళి, బండ్లపల్లి రాజ, నారప్ప, ఓం ప్రకాష్, చెన్నా ఆదినారా యణ పోరాళ్ల మహాలక్ష్మి, శారదమ్మ, విజయమ్మ, మంజుల, తదితరులు పాల్గొన్నారు.



# సత్య సాయి ప్రాజెక్ట్ కార్మికుల సమస్యపై మంత్రి సత్య కుమార్ యాదవ్ తక్షణ స్పందన

- ముదిగుబ్బలో నీటి సరఫరా తిరిగి ప్రారంభం
- వాగ్దానం కాదు.. కార్యాచరణే మంత్రి పని విధానం
- ఒక ఫోన్ కాల్.. ఒక పరిష్కారం. ఇది రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ శైలి

**ముదిగుబ్బ జూలై 27 మనం న్యూస్ :** సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండల కేంద్రంలో గత 15 రోజులుగా సమ్మె చేస్తున్నసత్యసాయి వాటర్ ప్రాజెక్ట్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యపై రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ బాధ్యతతో స్పందించారు. ఈ కార్మికులు గత 9 నెలలుగా జీతాలు అందక పోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ, ప్రాజెక్టులో పనులు నిలిపివేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని మంత్రికి సమాచారం అందిన వెంటనే, ఆయన వెంటనే స్పందించి అనంతపురం జిల్లా కలెక్టర్ తో టెలిఫోన్ ద్వారా మాట్లాడారు. కార్మికుల సమస్యను అర్థవంతంగా వివరిస్తూ, తక్షణమే జీతాల చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు సంబంధిత అధికారయంత్రాంగంస్పందించి,రెండురోజుల్లోగాబకాయిజీతాలు చెల్లించేందుకుఅవసరమైనఏర్పాట్లుప్రారంభించాయి.ఈనేపథ్యంలో ముదిగుబ్బ మండల కేంద్రంలో గత రెండు వారాలుగా నిలిచిపోయిన నీటి సరఫరా శనివారం నుండిపునఃప్రారంభమైంది. దీని వల్ల మండల ప్రజలు ఉపశమనం పొందారు.

# ఇంజనీరింగ్ విద్యకు రారాజు ఎస్ఆర్ఐటి కళాశాల

"ఎస్ఆర్ఐటి కళాశాల నుంచి విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన అడుగులు ▪ ఎస్ఆర్ఐటి కళాశాలలో ఘనంగా మూడవ గ్రాడ్యుయేషన్ డే ▪ దేశ భవిష్యత్తుకు ఇంజనీర్లే కీలక..కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివరెడ్డి




**గార్లదిన్నె జులై 27 మనంన్యూస్ :** బుక్కరాయసముద్రం మండల పరిధిలో ఉన్న ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో మూడవ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి జేఎన్టీయూ మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్, రాష్ట్ర మాజీ ఉన్నత విద్యా మండలి అధ్యక్షుడు కె. హేమచంద్రారెడ్డి, మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డా. వి. వేణుగోపాల్ రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి హాజం ˇయ్యారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 620 మంది విద్యార్థులకు ప్రొఫెషనల్ సర్టిఫికెట్లు అందజేశారు. "ఉన్నత లక్ష్యాలవైపు విద్యార్థులను నడిపిస్తున్న ఎస్ఆర్ఐటి": ప్రొఫెసర్ హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ 2008లో స్థాపితమైన ఎస్ఆర్ఐటి కళాశాల నాణ్యమైన విద్యను లక్ష్యంగా పెట్టుకుని నిరంతరం అభివృద్ధి చెందుతోంది. కళాశాల అటానమస్ హొదా సాధించడం కళాశాల విజయానికి మరో పెద్ద మెట్టు. విద్య నాణ్యతా ప్రమాణాలతో అందిస్తూ.. అనంతపురం జిల్లాలో ప్రథమ ఇంజినీరింగ్ కళాశాలగా ఎస్ఆర్ఐటి నిలిచిందన్నారు.ఈ గ్రాడ్యు యేషన్ వేడుకలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాలలో విద్యను పూర్తి చేసి, క్యాంపస్ రిక్రూట్మెంట్ల ద్వారా ఉద్యోగాలు పొందిన విద్యార్థుల ముఖాల్లో ఆనందం కనిపిస్తుందన్నారు. కళాశాల యాజమాన్యం, నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే దిశగా పని చేయడం అభినందనీయమన్నారు.మంచి నాణ్యతా పరమైన విద్యనందిస్తున్న కళాశాల యాజమాన్యాన్ని, అధ్యాపకులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము. ఇలానే మంచి నాణ్యమైన విద్యను ఆంధ్రప్రదేశ్‌లో అందిస్తుందని ఆశిస్తున్నామని అన్నారు."విద్యను అందించి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడం అనేది భగవంతుడు ఇచ్చిన గొప్ప వరం." : కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి ఎస్ఆర్ఐటి కళాశాలకు అటానమస్ హొదా వచ్చిన తర్వాత ఇది మూడవ బ్యాచ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకొని బయటకు వెళ్తున్నదన్నారు.ఈసారి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 620 మందిలో 430 మంది విద్యార్థులు ప్రముఖ ఎంఎన్సీ కంపెనీలలో ఉద్యోగాలు



పొందారని తెలిపారు. టీసీఎస్ కంపెనీలోనే 165 మందికి రూ. 4 లక్షల నుండి రూ. 9 లక్షల వరకు వార్షిక ప్యాకేజ్‌తో ఉద్యోగాలు లభించాయన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు నాణ్యమైన విద్యను అందించిన కళాశాల అధ్యాపకులను అభినందిస్తున్నానని చెప్పారు. జేఎన్టీయూలో ఇంజనీరింగ్ పూర్తి చేసిన తన భార్య జొన్నలగడ్డ పద్మావతి, తాను 8 సంవత్సరాలు లెక్చరర్‌గా పనిచేశానని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందించాలన్న సంకల్పంతో 2008లో ఎస ˉఆర్ఐటికళాశాలనుప్రారంభించామని తెలిపారు. కళాశాల అభివృద్ధికి తాను చదివిన కాలేజీ ప్రొఫెసర్ల మద్దతు, అలాగే ఎస్ఆర్ఐటి కళాశాల అధ్యాపకులు అందరూ కలిసికట్టుగా పనిచేసిన ఫలితంగా ఈ రోజు కళాశాల ఈ స్థాయికి చేరుకుందని చెప్పారు. కళాశాల ప్రారంభం నుండి ఇప్పటివరకు 7,500 మంది విద్యార్థులు తమ విద్యను పూర్తిచేసుకొని బయటకు వెళ్లారని, అందులో 6,000 మందికి మంచి ఉద్యోగాలు లభించాయని, మరో






1,000 మంది ఉన్నత విద్య కోసం వెళ్లారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతు కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకునాణ్యమైనవిద్యను అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపడం తమ అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పేదవారి జీవితాలు మారాలంటే విద్యే ఒకటే మార్గమని పేర్కొంటూ, మాజీ ముఖ్యమంత్రి వైయస్‌జగన్మోహన్ రెడ్డి స్పూర్తితో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి కుటుంబాల్లో వెలుగులు నింపడం గర్వకారణమన్నారు.ఈ విధంగా నాణ్యమైన విద్యను అందిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.కళాశాల అభివృద్ధికి తోడుగా నిలుస్తున్న అధ్యాపకులు మరియు సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.జేఎన్టీయూ ప్రొఫెసర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు మంచి విద్యను అందిస్తూ విద్యారంగంలోనూ , ఉద్యోగాల కల్పనలోజిల్లాలో ప్రథమ స్థానంలో నిలుస్తున్న ఎస్ఆర్ఐటి కళాశాల యజమా న్యానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. బాలకృష్ణ, వైస్ చైర్మన్ డా. రంజిత్ రెడ్డి, మెకానికల్ హెచ్ఓడి వంశీ మరియు కళాశాల ఆధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

▪ ఘనంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు డైరెక్టర్ ప్రమాణస్వీకారోత్సవం

▪ ఎమ్మెల్యే టీటీడీ పాలక మండలి సభ్యులు ఎంఎస్ రాజు,టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



**అగళి,జూలై 27 మనంన్యూస్:** ఆదివారం అగళి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షునిగా కుమారస్వామి,డైరెక్టర్ శివప్ప,ల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం సందర్భంగా విచ్చేసిన అతిరథ మహారతులకు మండల నాయకులు సహకార సంఘం సిబ్బంది ఘన స్వాగతం పలికి మేళ తాళాలు తప్పెట్ల ధ్వనుల మధ్య ఊరేగింపుగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఏర్పాటుచేసిన ప్రమాణ స్వీకార వేదిక వద్దకు తీసుకెళ్లారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,జిల్లా సహకార సంఘం అధ్యక్షుడు కేశవరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, ఏపీఎంసీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి పాల్గొన్నారు. వారి ఆధ్వర్యంలో కుమారస్వామి, శివప్ప,ఇరువురి ప్రమాణ స్వీకారోత్సవం ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి కష్టపడిన ప్రతి ఒక్క నాయకునికి పదవులు వస్తాయన్నారు.మడకశిర నియోజకవర్గం రాష్ట్రంలో అభివృద్ధిలో మొదటి పది స్థానంలోపల కచ్చితంగా నిలబెడతాం రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఏవైతే హామీలు ఇచ్చామో అవన్నీ నెరవేరుస్తాం అని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ గతంలో టిడిపి ప్రభుత్వంలో తెచ్చిన పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి, ఇప్పుడు మళ్లీ ప్రారంభిస్తాం. మేమంతా ప్రజలకోసం పని చేస్తాం ప్రజలకు మాత్రమే సమాధానం చెప్తాం జవాబుదారితనంగా పనిచేస్తాం అన్నారు.ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ కేశవరెడ్డి మాట్లాడుతూ నూతన సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి అడిగిన మండల కేంద్రంలో సహకార సంఘం ఖాళీ స్థలంలో సహకార సంఘం భవనం,ఏడిసిసి బ్యాంకు భవనం మరమ్మతుకు నిధులు మంజూరు చేస్తాం, ఆగళి మండల కేంద్రంలో సహకార సంఘం బ్యాంక్ ఎటిఎం, సహకార సంఘం నూతన భవనం మంజూరు చేస్తామని అన్నారు. మడకశిర నియోజకవర్గానికి బుల్లెట్ లాంటి ఎమ్మెల్యే దొరికారని ఆయన సహకారంతో అన్ని నియోజకవర్గాల కన్నా మడకశిర నియోజకవర్గానికి అత్యధిక నిధులు మంజూరు చేస్తామని జిల్లా సహకార సంఘం బ్యాంకుచైర్మన్ కేశవరెడ్డి హామీ ఇచ్చారు.సహకార సంఘంలో రుణాలకు దరఖాస్తు చేసుకున్న రైతులకు సోమవారం వారి అకౌంట్ కు జమ చేయడం జరుగుతుంది అని అన్నారు. జెడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీకి కష్టపడిన నాయకులకు పదవులు వస్తాయని ఆ విధంగానే మండల కన్వీనర్‌గా పనిచేసిన కుమారస్వామికి సింగల్ విండో అధ్యక్షులుగా పదవులు రావడం జరిగిందని తెలియజేశారు. మరొక సందర్భంగా గుండుమల తిప్పేస్వామిమాట్లాడుతూఎన్నికలముందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువ నాయకులు నారా లోకేష్ బాబు మాటిచ్చారు గతంలో ఐదు సంవత్సరాలలో సహకార సంఘాల బ్యాంకులను నిర్వీర్యం చేయడం జరిగిందని ఆ విధంగా కాకుండా కూటమి ప్రభుత్వంలో మంచి ఆలోచనలు అభివృద్ధి ద్యేయంగా పనిచేస్తున్న నాయకుల అడుగు జాడల్లో ఇప్పుడు రైతులకు అధికారులు సహకార సంఘం అధ్యక్షులు అందుబాటులోఉంటారు.సకాలంలోరుణాలుమంజూరుచేయిస్తారు రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి సహకార సంఘాల బ్యాంకులు అభివృద్ధిలో ఉండే విధంగా సహకరించాలని సూచించారు. అనంతరం నాయకులు సింగల్ విండో అధ్యక్షులు, డైరెక్టర్,లను పూలమాలలతో సత్కరిం చారు. అలాగే ముఖ్య అతిథులను శాలువాలు కప్పి పెద్ద పెద్ద గజమాలలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమం జడ్పిటిసి ఉమేష్, నూతన మండల కన్వీనర్ తిప్పేస్వామి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, జడ్పిటిసి సభ్యులు ఉమేష్,అన్ని మండలాల కన్వీనర్లు, ఎంపీపీ రేణుక కామరాజ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శిల్పాకెంచుయాదవ్, సర్పంచులు నరసింహమూర్తి, లక్ష్మీ లింగరాజు, మాజీ సర్పంచులు, మాజీ వైస్ సర్పంచులు,మాజీ మండల కన్వీనర్లు,మాజీ ఎంపీపీలు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, సహకార సంఘం అధ్యక్షులు,ఐదు మండలాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవోలు భోజన్న హనుమంతరాయప్ప గురుమూర్తి సురేష్,అగళి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది మనోజ్ మధుసూదన్ నరసింహప్ప చిట్టి,అన్ని అనుబంధ కమిటీ సంఘాల నాయకులు,క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు, డీలర్లు,టిడిపి జనసేన బిజెపి నాయకులు రైతులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# హీరోయిన్ నిధి అగర్వాల్ కి స్వాగతం పలికిన జనసేన హుస్సేన్



**అనంతపురం, జులై 27 మనంన్యూస్:** హరిహర వీరమల్లు చిత్ర కథానాయకనిధిఅగర్వాల్అనంతపురంలోనిచందనషాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ఆదివారం విచ్చేసిన సందర్భంగా ఆమె బస చేసిన హొటల్ అలెగ్జాండర్ లో రామ్ చరణ్ ఫాన్స్ జిల్లా అధ్యక్షులు, జనసేన పార్టీ నగర ప్రధాన కార్యదర్శి ఇమామ్ హుస్సేన్ మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.

## వివాహానికి హాజరైన తెదేపా నాయకులు

నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీధర్ చౌదరి



**కూడేరు జూలై 27(మనంన్యూస్):** కూడేరు మండల పరిధిలోని ముద్దులాపురం గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈడిగ ఇంటి గౌని వెంకటరమణ, నాగేంద్రమ్మ వీరి కుమార్తె శిరీష వివాహము స్థానిక మండల కేంద్రంలోని భగవతి కళ్యాణ మండపం యందు అంగరంగ వైభవముగా జరిగాయి, వివాహకార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి, చోలసముద్రం గ్రామపంచాయతీ సర్పంచ్ భర్త వడ్డే రాజు,అరవకూరు పుట్టా నరేష్, కూడేరు కేజీబీవీ పాఠశాల చైర్మన్ పరంధామ తదితరులు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు..